క్లుప్తంగా

'ఉత్సవాల పేరిట ప్రజాధనం వృథా'

భైంసాటౌన్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరిట రాష్ట్ర ప్రభుత్వం రూ.కోట్లలో ప్ర జా ధనం వృథా చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు గురువారం భైంసాలో ఉత్సవాల దగా పేరిట ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఆనంద్‌రావు పటేల్, హైమత్ ఖాన్, భూమన్న, ఆయా మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డీఎల్‌పీవో పర్యటన



లింగాపూర్‌లో షెడ్డు పరిశీలిస్తున్న రమేశ్

మామడ: మండలంలోని లింగాపూర్, న్యూ లింగంపల్లి గ్రామాల్లోని సెగ్రిగేషన్ షెడ్లు, ప్రకృతివనాలను గురువారం డీఎల్‌పీవో రమేశ్ పరిశీలించారు. గ్రామాల్లో సేకరించిన తడి, పొడి చెత్తను సేంద్రియ ఎరువుగా మా ర్చి విక్రయించాలన్నారు. ఎంపీడీవో రమేశ్, ఎంపీవో గోవర్ధన్, పంచాయితీ కార్యదర్శులు రాణి, శ్రావ్య ఉన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి



మృతి చెందిన ఎద్దు వద్ద బాధితుడు

నర్సాపూర్(జి): మండలంలోని తురాటి గ్రామంలో ఆవుల పాపన్న అనే రైతుకు చెందిన ఎద్దు గురువారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. ఊర చెరువు కట్ట పక్కన తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ రూ.85 వేలు ఉంటుందని ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు వేడుకుంటున్నాడు.

చదువుతోనే మంచి భవిష్యత్తు

లోకేశ్వరం: విద్యార్థులు కష్టపడి చదివితోనే మ ంచి భవిష్యత్తు ఉంటుందని మహీంద్ర ట్రాక్టర్ నిర్మల్ షోరూం మేనేజర్ మధుకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్ర భుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 80 మంది విద్యార్థులకు రూ.10 వేల విలువైన నోట్‌బుక్‌లను ఉచితంగా అందజేశారు.ప్రధానోపాధ్యాయుడు రమేశ్‌కుమార్, మేనేజర్ నర్సారెడ్డి, ఉపాధ్యాయులు మల్కాగౌడ్, భూమేశ్ ఉన్నారు.

విత్తనశుద్ధితో తెగుళ్ల నివారణ

సోన్: విత్తనశుద్ధితో తెగుళ్లను నివారించవచ్చని ఏఈవో అంబాజీ అన్నారు. గురువారం మండలంలోని న్యూవెల్మల్‌లో పసుపు పంట విత్తనశుద్ధిపై యువ రైతు అగ్గు దిలీప్‌కు ఏఈవో చేను వద్ద అవగాహన కల్పించారు. కిలో విత్తనానికి మూడు గ్రాముల మాంకోజెబ్, లేదా 1గ్రా. మేటలాక్సిల్, మాంకోజెబ్ రెండు గ్రాముల చొప్పున ఏదైనా ఒక శిలీంధ్ర నాసినిమందు, క్లోరోపైపాస్, 2 మి.లీ, లేదా మోనోక్రోటోపాస్ 1.5 మి.లీ మందును లీటర్ నీటిలో 30 నిమిషాలు నానబెట్టి.. తర్వాత విత్తుకోవాలని సూచించారు.

కడెంలో వర్షం



కడెం: మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం వర్షం కు రిసింది. వరుణదేవుడి రాక కోసం ఎదురుచూపులు చూస్తున్న రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరైన జనాలకు ఈ వర్షంతో కొంత ఉపశమనం కల్గింది.

బాబా ఆలయంలో సందడి

కుంటాల: మండలంలోని కల్లూరు సాయిబాబా ఆలయంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

అర్హులందరికీ పోడు పట్టాలివ్వాలి

ఖానాపూర్: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఈనెల 24వ తేదీ నుంచి 30 వరకు పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులు, ఇతర పేదలకు పట్టాలు పంపిణీ చేయాలని ఏఐపీకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నంది రామయ్య అన్నారు. గురువారం మండలంలోని బీర్నంది పంచాయతీ పరిధిలోని తుమ్మగూడెంలో పోడు రైతులతో సదస్సు నిర్వహించారు. అంకుష్‌రావు, రాజన్న, ఎల్లయ్య, మధు, సోనెరావు, గోరె బాయ్, జయవంత్‌రావు, బలవంత్‌రావు, లక్ష్మణ్, మారుతి, భీంరావు తదితరులు ఉన్నారు.

అమరుల త్యాగాలతోనే స్వరాష్ట్రం

తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా చివరిరోజైన గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. జిల్లాలోని గ్రామాలు, మండల కేంద్రాల్లో అమరవీరులకు నివాళులర్పించారు. అమరవీరుల త్యాగాలతోనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని పలువురు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.



ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

ఖానాపూర్: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో అమరవీరుల స్థూపం చిత్రపటానికి ఎంపీపీ అబ్దుల్ మోహిద్ పూలమాలలతో నివాళులర్పించారు. అంతకముందు మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అంకం రాజేందర్, వైస్ చైర్మన్ ఖలీల్ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. వైస్ ఎంపీపీ వాల్‌సింగ్, పుప్పాల గజేందర్, సర్పంచ్ గోపాల్, ఎంపీడీవో మల్లేష్, అధికారులు, సిబ్బంది చంద్రశేఖర్, నర్సింహస్వామి, మదన్‌మోహన్ తదితరులు ఉన్నారు.

సారంగపూర్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులర్పించి అంజలి ఘటించారు. ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, ఎంపీడీఓ సరోజ, ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఏపీఓ లక్ష్మారెడ్డి, ఏఓ రాజశేఖర్‌రెడ్డి, ఈజీఎస్, అంగన్‌వాడీ, ఐకేపీ సిబ్బంది ఉన్నారు.

కుంటాల: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఎంపీపీ గజ్జారాంయాదవ్, వైస్ ఎంపీపీ మానిక నవీన్, సర్పంచ్ సమత, పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో రహీం, డీటీ నరేశ్‌గౌడ్, ఎంపీటీసీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భైంసారూరల్: భైంసా మండల పరిషత్ కార్యాలయంలో అమరవీరులకు ఎంపీపీ జాదవ్ కల్పన నివాళులర్పించారు. మండల ఉపాధ్యక్షులు గంగాధర్, ఎంపీడీఓ గోపాలకృష్ణారెడ్డి, ఎంఈఓ సుభాశ్, ఈజీఎస్, ఐకేపీ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది అమరవీరులకు నివాళులర్పించారు.

దస్తురాబాద్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అమరవీరులకు నివాళులర్పించి.. మౌనం పాటించారు. ఎంపీపీ సింగరి కిషన్, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కడెం: ఎంపీడీవో కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపీపీ అలెగ్జాండర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ఉపేందర్, వెంకటేష్, ఏపీవో జయదేవ్ ఉన్నారు.

ముధోల్: మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో అమర వీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ముధోల్ సరస్వతీ శిశుమందిర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పార్థసారధి విద్యార్థులకు అమరుల త్యాగాలు వివరించారు.

తానూరు: ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చంద్రకాంత్, డీఎల్‌పీవో శివకృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్‌రావ్, ఎంపీవో మోహన్ సింగ్, తహసీల్దార్ వెంకటరమణ, ఈజీఎస్ ఏపీవో గంగాధర్ తదితరులు ఉన్నారు.

సోన్: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బర్ల మానసరెడ్డి, ఎంపీడీఓ గడ్డం మోహన్‌రెడ్డి అమరవీరులకు నివాళులర్పించారు. గ్రామాల్లో సర్పంచ్‌లు నివాళులర్పించారు. బొప్పారంలో అఖండ జ్యోతిని 1603 రోజులు వెలిగించిన రేగుంట రమేశ్ కుమారుడు సంజీవ్‌ను గ్రామస్తులు సన్మానించారు. ఎంపీవో ఖలీం, ఏపీవో మంజులారెడ్డి, ఐకేపీ ఏపీవో గంగామణి, ఎంపీటీసీ రాజేశ్వర్ పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి మౌనం పాటించారు. జెడ్పీటీసీ చిన్న రామయ్య, కోఆప్షన్ సభ్యులు ఫసి, రమేశ్, మహేందర్, జుబేర్ పాల్గొన్నారు.

మామడ: మండల పరిషత్ కార్యాలయంలో అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఎంపీడీవో రమేశ్, గోవర్ధన్ పాల్గొన్నారు.

పెంబి: మండలవ్యాప్తంగా గ్రామాల్లో అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు.

కుభీర్: మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఎంపీపీ లక్ష్మిబాయి, జెడ్పీటీసీ అల్కాతాయి, ఎంపీడీవో లింబాద్రి, కుభీర్ సర్పంచ్ మీరా, తహసీల్దార్ విశ్వంబర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలకేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద ఎంపీపీ పద్మ అధికారులతో కలసి నివాళులర్పించారు.ఎంపీడీవో శేఖర్, తహసీల్దార్ కవితారెడ్డి, ఎంపీవో నసిరొద్దీన్, ఐకేపీ ఏపీఎం వాణిశ్రీ, భాగ్యవతి, సిబ్బంది పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండల కేంద్రంతోపాటు పంచగుడి, రాయపూర్‌కాండ్లీ, వట్టోలి, జోహర్‌పూర్, లోకేశ్వరం, మన్మద్, పిప్రి గ్రామాల్లో అమర వీరులకు నివాళులర్పించారు. తహసీల్దార్ సరిత, ఎంపీడీవో సోలమాన్‌రాజ్, సర్పంచ్‌లు ఎల్లన్న, వెంకట్‌రావు, రమణారెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



తానూరులో నివాళులర్పిస్తూ..



సారంగాపూర్‌లో కొవ్వొత్తులతో నివాళి



కుంటాలలో మౌనం పాటిస్తూ..



దస్తురాబాద్‌లో..



భైంసాలో మాట్లాడుతున్న ఎంపీపీ కల్పన



మామడలో..



లక్ష్మణచాందలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ పద్మ



కుభీర్ తహసీల్దార్ కార్యాలయంలో..



కడెంలో..

గోవధ చట్టం అమలు చేయాలి

మామడ: గోవధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం హిందూ వాహిని ఆధ్వర్యంలో తహసీల్దార్ ఆరిఫాకు వినతిపత్రం అందించారు. గో సంతతిని సంరక్షించి గో మాంసం క్రయవిక్రయాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించిన వారిలో సభ్యులు భీమేశ్, కిట్టు, అశోక్, చింటూ, సురేశ్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

ఆయిల్‌పాం సాగుతో లాభాలు

నర్సాపూర్(జి): ఆయిల్‌పాం సాగుతో రైతులు లాభాలు పొందవచ్చని ప్రీయూనిక్ (ఇండియా)ప్రైవేట్ లిమిటెడ్ క్లస్టర్ ఆఫీసర్ క్రాంతి అన్నారు. మండలంలోని తిమ్మాపూర్(జి) గ్రామంలో అట్ల పోతారెడ్డి అనే రైతు చేనులో ఎకరంన్నరలో ఆయిల్‌పాం మొక్కలు నాటారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎంపీ నిధులతో బోరు ఏర్పాటు

మామడ: మండలంలోని కమల్‌కోట్ సమీపంలోని కుంటలో గురువారం ఎంపీ నిధులతో బోర్‌మోటార్‌ను ఏర్పాటు చేశారు. కుంటలో నీరు తగ్గడంతో పశువుల దాహార్తి తీర్చేందుకు, చేపల పెంపకం కోసం బోరుమోటర్‌ను వినియోగించుకోవాలని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. బోరు ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ బాపురావ్, ఏలేటి మహేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుధీర్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, రాజేశ్వర్, చంద్రహాస్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ



కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

సోన్: మండల కేంద్రంలో బస్టాండ్ నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు గంగాధర్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరుల బలిదానాలతోనే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వినోద్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జక్క రాజేశ్వర్, ఉపసర్పంచ్ రాజేశ్వర్, కొంతం కాంతయ్య, హన్మంతురావు, వినోద్ పాల్గొన్నారు.

మోదీ హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి

సోన్: ప్రధాని మోదీ హయాంలోనే దేశంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్ అన్నారు. గురువారం మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా మోదీ తొమ్మిదేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం మండలంలోని న్యూవెల్మల్‌లో ఇంటింటా కేంద్ర పథకాలను వివరించారు. న్యాయవాది వినోద్‌కుమార్, ప్రశాంత్, దే వ న్న, సాయన్న, దినేశ్, నవీన్, గంగాధర్ పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూరు గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను బీజేపీ నాయకులు వివరించారు. బీజేపీ మండల కన్వీనర్ గుద్దేటి నర్సయ్య, వైస్ ఎంపీపీ మానిక నవీన్, సర్పంచ్ పద్మాబాయి లక్ష్మణ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: తొమ్మిదేళ్లుగా ప్రధాని నరేంద్రమోదీ అవినీతిరహిత సుపరిపాలన అందిస్తున్నారని పెంబి జెడ్పీటీసీ జానుబాయి అన్నారు. గురువారం పట్టణంలోని 235వ బూత్‌లో అధ్యక్షుడు ఆసం సాయికృష్ణ తదితరులతో కలిసి ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా తొమ్మిదేళ్ల పాలన కరపత్రాలను ప్రజలకు వివరించారు. గోసంపల్లెలో 188వ బూత్ పరిధిలో బీజేపీ మండలాధ్యక్షుడు టీకు ప్రకాశ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పడాల రాజశేఖర్, బూత్ అధ్యక్షుడు ఆసం సాయికృష్ణ, ప్రధాన కార్యదర్శులు దేశాయి రాము, బుచ్చన్న, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.



ఖానాపూర్‌లో కేంద్ర పథకాలు వివరిస్తున్న నేతలు

సారంగపూర్: మండలంలోని జామ్, సారంగపూర్‌లో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. మండలాధ్యక్షుడు విలాస్ తిరుమలచారి, నవీన్, సామల వీరయ్య, జీవన్, మల్లేశ్ ఉన్నారు.

లోకేశ్వరం: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భోస్లే మోహన్‌రావు పటేల్ అన్నారు. మండలంలోని పంచగుడి, ధర్మోర గ్రామాల్లో పల్లెపల్లెకు బీజేపీ గడపగడపకూ మోహన్‌రావుపటేల్ కార్యక్రమం నిర్వహించారు. సుభాశ్ పటేల్, నరహరి, గంజాల గంగాధర్, భోజప్ప, సంజీవ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

లోకేశ్వరం: వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ముథోల్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్, మహేశ్‌గౌడ్, ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

'పద్మశాలీలను రాజకీయంగా అణచివేసే కుట్ర'

నిర్మల్‌చైన్‌గేట్: పద్మశాలీలను రాజకీయంగా అణిచివేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని.. అందులో భాగంగానే ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజేందర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు యత్నిస్తున్నారని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుక రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం అశోక్ ఆరోపించారు. ఈమేరకు గురువారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వెనుకబడిన పద్మశాలి కులానికి చెందిన వారు కావడంతోనే రాజేందర్‌ను టార్గెట్ చేస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం జిల్లాలో పద్మశాలీలకు పెద్దపీట వేస్తున్నప్పటికీ.. ఖానాపూర్‌లో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. తన పరిధిలో లేని అంశాలకు మున్సిపల్ చైర్మన్‌ను బాధ్యుడిని చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని అవిశ్వాస తీర్మాన ప్రక్రియను నిలిపివేయాలని వారు కోరారు.



మాట్లాడుతున్న పద్మశాలి సంఘం నాయకులు

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు పరిశీలన

కడెం: మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన అంబారిపేట్, పెద్దబెల్లాల్, మొర్రిగూడెం కేంద్రాలను తహసీల్దార్ చిన్నయ్య, ఎస్సై రాజు పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలతో సమావేశమై ఓటరు జాబితాపై సమీక్ష నిర్వహించారు. కొత్తగా ఓటరు నమోదు కోసం 272 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు లచ్చన్న, సాగర్ తదితరులు ఉన్నారు.



అంబారిపేట్‌లో పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎస్సై

గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాలకు చెందిన 60 మంది గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఆరోగ్య సిబ్బంది సూచన మేరకు పలువురు గర్భిణులు ఆసుపత్రికి వచ్చినా.. ఎలిజిబులిటీ రాలేదని అధికారులు వారికి కిట్లను పంపిణీ చేయలేదు. దీంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం షరతులు లేకుండా గర్భిణులందరికీ కిట్లను పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ వంశీమాధవ్, ఏఎన్‌ఎంలు రేఖ, ప్రేమలత, స్వామి తదితరులు ఉన్నారు.



కిట్లు అందజేస్తున్న సిబ్బంది

పాఠ్యపుస్తకాలు పంపిణీ

కుంటాల: మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. హెచ్‌ఎం గంగాధర్, ఉపాధ్యాయులు సభ్యుడి నర్సయ్య, సంజీవ్, జి.నర్సయ్య ఉన్నారు.

అంగన్‌వాడీలకు సొంత భవనాలేవి?

- అద్దె ఇళ్లు, పాఠశాలల్లో సాగుతున్న కేంద్రాలు
- కనీస సౌకర్యాలు కరువు
- ఇబ్బంది పడుతున్న లబ్ధిదారులు

లోకేశ్వరం: చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. కానీ మెజార్టీ కేంద్రాలకు సొంత భవనాల్లేక.. అద్దె ఇళ్లలో ఇరుకు గదుల మధ్య భారంగా నెట్టుకురావాల్సిన దుస్థితి నెలకొంది.

37 కేంద్రాలకే సొంత భవనాలు..

ముధోల్ ప్రాజెక్టు పరిధిలో మొత్తం 180 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో 37 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలుండగా.. మరో 52 కేంద్రాలు ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న అదనపు గదుల్లో కొనసాగుతున్నాయి. 11 కేంద్రాలు ప్రభుత్వ కార్యాలయాల్లో కొనసాగుతున్నాయి. మిగతా 80 కేంద్రాలు అద్దె భవనాల్లో నడిపిస్తున్నారు. సాధారణంగా ఒక కేంద్రం నిర్వహణకు కనీసం మూడు (వంట చేసేందుకు, పిల్లలు కూర్చునేందుకు, సామగ్రి నిల్వకు) గదులుండాలి. కాని క్షేత్రస్థాయిలో ఎక్కడా ఈ సౌకర్యం లేదు. పలు చోట్ల కేంద్రాల్లో ఒక్క గది మాత్రమే ఉంటుందని సిబ్బంది వాపోతున్నారు.

తక్కువ అద్దెతో ఇబ్బందులు ..

అద్దె భవనాల్లో కొనసాగుతున్న కేంద్రాలకు నెలకు రూ.వెయ్యి వరకు చెల్లిస్తున్నారు. అదీ చాలక తాము సొంతంగా చెల్లించాల్సి వస్తోందని అంగన్‌వాడీ టీచర్లు పేర్కొంటున్నారు. దీనికి తోడు సర్కారు నుంచి ప్రతి నెల నిధులు విడుదల కాకపోవడంతో ఇంటి యజమానులతో మాట పడుతున్నామని పేర్కొంటున్నారు.


అన్ని సేవలు ఒకే చోట..

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలతో పాటు గర్భిణులు, బాలింతలకు సేవలు అందించాల్సి ఉంటోంది. పలు రకాల టీకాలు ఇవ్వడం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఇక్కడే చేయాల్సిన దుస్థితి నెలకొంది. అద్దె ఇంట్లో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ కష్టతరంగా మారుతోంది.



ధర్మోరలో అద్దె ఇంట్లో కొనసాగుతున్న కేంద్రం

నిధులు మంజూరు చేయాలి



అద్దెభవనాల్లో కొనసాగుతున్న కేంద్రాల్లో టీచర్లు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. ప్ర భుత్వం స్పందించి సొంత భవనాలకు నిధులు మంజూరు చేయాలి. అన్ని వసతులు కల్పిస్తే లబ్ధిదారులకు మరిన్ని సేవలు అందించవచ్చు.

-ఫర్హాణ, అంగన్‌వాడీల సంఘం మండలాధ్యక్షురాలు

ప్రతిపాదనలు పంపాం



అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు అవసరమున్న చోట గుర్తించి నిధుల మంజూరు కోసం ఏటా ప్రతి పాదనలు పంపిస్తున్నాం. నిధులు మంజూరైతే సొంత భవనాల నిర్మాణాలు చేపట్టొచ్చు. అద్దె భవనాల్లో ఉన్న ఒక్కో కేంద్రానికి నెలవారి అద్దె ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రూ.వెయ్యి చెల్లిస్తున్నాం.

- శ్రీమతి, ముధోల్ ప్రాజెక్టు సీడీపీవో

'నవోదయ'కు విద్యార్థుల ఎంపిక

నర్సాపూర్(జి): జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతిలో ప్రవేశానికి మండల కేంద్రంలోని శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్ విద్యార్థులు ఎంపికైనట్లు డైరెక్టర్ కాల్వ రఘు, ప్రిన్సిపాల్ మార్కంటి గణేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. లలిత, సాహిత్య, శ్రీరామ్, సాక్షిత్, విశ్వతేజ, జయాన్, సిద్ధార్థ, నితిన్, లితేష్ అనే తొమ్మిది మంది విద్యార్థులు ఎంపికైనట్లు డైరెక్టర్ కాల్వ రఘు, ప్రిన్సిపాల్ మార్కంటి గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలువురు అభినందించారు.

కుంటాలలో..

కుంటాల: జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతి ప్రవేశపరీక్ష ఏప్రిల్ 29న నిర్వహించగా ఫలితాలు ఈనెల 21న విడుదలయ్యాయి. కుంటాల సృజన విద్యానిలయంకు చెందిన 15 మంది, శాంతినికేతన్ పాఠశాలకు చెందిన 12 మంది, కల్లూర్ శ్రీ సాయి మోడల్ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికై నట్లు ప్రిన్సిపాళ్లు కొత్త కాపు గంగన్న, దోనిగామ సంతోశ్, గజానన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలువురు అభినందించారు.

రీవెరిఫికేషన్‌లో 10జీపీఏ

మామడ: మండలంలోని కొరిటికల్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని రెడ్డిమల్ల శ్రీహర్షిణి రీవెరిఫికేషన్‌లో 10 జీపీఏ సాధించింది. సాధారణ ఫలితాల్లో ఫలితాలలో 9.8 జీపీఏ రాగా ఇటీవల రీవెరిఫికేషన్ చేయించగా 10 జీపీఏ వచ్చింది. శ్రీహర్షిణిని గురువారం ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థిని ఇంటర్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సి కళాశాలలో సీటు సాధించింది.

స్థల పరిశీలన

ముధోల్: మండకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసే న్యూట్రిషన్ గార్డెన్‌కు గురువారం సీడీపీవో శ్రీమతి స్థలం పరిశీలించారు. అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు చేయించాలని సూపర్‌వైజర్‌కు సూచించారు. ఏపీవో శిరీష, సీఐడీ ఎన్‌జీవో రాథోడ్ గణపతి తదితరులున్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, వధువు వివాహ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, ఐవిధంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నిర్మల్
90106 10882
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
నిర్మల్ మరియు ముధోల్ :
జి.గంగాధర్ - 7997958182
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899